TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :11 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.05.08.2025 పేజీలు : 4, వెల:రూ.1.00

## గ్లోబల్ జీసీసీ రాజధానిగా హైదరాబాద్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసిసి రాజధానిగా ఎదిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం గచ్చిబౌలిలో ఎలీ లిల్లీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్‌ను, ఉద్యోగులను సిఎం సాదారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈ రోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనమని ఆయన చెప్పారు. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని, 2 వేలకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఇక్కడ ఉన్నాయన్నారు. 2 వందలకు పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని సిఎం రేవంత్ తెలిపారు. భారత్ ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

జీనోమ్ వ్యాలీ పరిశోధన– అభివృద్ధి సముదాయంగా

ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీకాల్లో ఒకటి హైదరాబాద్‌లోనే అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం తమకు గర్వకారణమని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారతదేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన– అభివృద్ధి సముదాయంగా నిలిచిందన్నారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారిందన్నారు. ఈ రోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో తాము మరో మెట్టుకు చేరుకున్నామని చెప్పారు. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరో సైన్స్ రంగాల్లో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్–ఛేంజర్‌గా నిలిచిపోతుందని తెలిపారు.

తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా

తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు మంత్రి శ్రీధర్ బాబు, జయేశ్ రంజన్, పాలుపంచుకున్నారని, ఈ సందర్భంగా వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఇది తెలంగాణ రైజింగ్ 2047 దిశగా తాము వేసిన మరో ముఖ్యమైన అడుగు అని ఆయన అన్నారు. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పరిశోధనలో కీలక పాత్ర

తెలంగాణపై నిరంతర నమ్మకం ఉంచి, అండగా నిలిచి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామికవేత్తలు, –పెట్టుబడిదారులు, ప్రపంచ శ్రేణి కార్పొరేషన్లకు, కంపెనీలకు ఈ సందర్భంగా సిఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉప యోగపడుతుందని సిఎం పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. హైదరాబాద్‌లో టాలెంట్ ఉదని, లీడర్‌షిప్ ఉందని, దీంతోపాటు విజన్, మంచి పాలసీ, మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నెంబర్‌వన్ హబ్..

తాను, తమ ప్రభుత్వం అన్ని వేళలా మీకు అండగా ఉంటామని వారికి సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పారదర్శకత, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు, కేవలం హైదరాబాద్‌లో నివసించడం, పనిచేయడం మాత్రమే కాదని, ఇప్పుడు మీరు మా కుటుంబ సభ్యులుగా మారారని సిఎం రేవంత్ తెలిపారు. మీ సహకారంతో, తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గ్గా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. మనమందరం కలిసి కొత్త ఆవిష్కరణలు చేద్దామని, ప్రజల జీవితాలను మారుద్దామపి, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్‌ను నిర్మిద్దామని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.


## కేటీఆర్ దిశానిర్దేశం




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అంత ఈజీగా తీసుకోవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదన్న కేటీఆర్.. మాగంటి గోపీనాథ్ అకాల మరణం చాలా బాధాకరం. అనుకోకుండా వచ్చిన ఈ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్లాస్, మాస్ అందరూ ఉంటారని గుర్తచేశారు.

పేద వారికి మాత్రమే హైడ్రా నిబంధనలు వర్తిస్తాయా? అని ప్రశ్నించారు. సన్న బియ్యంతో విద్యార్థులకు అన్నం పెట్టింది కేసీఆర్ ప్రభుత్వమే అని చెప్పిన కేటీఆర్ తెలంగాణలో మతం పేరుతో కేసీఆర్ రాజకీయం చేయలేదని తెలిపారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యాకే..





న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యాకే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిం ది. ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపినట్లు పేర్కొంది. అంతేకానీ రుణ సవాళ్లను ఎదుర్కొంటోన్న తెలంగాణను అందుకునేదుకు ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. సోమవారం లోక్‌సభ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల నీటిపారుదల పథకం కోసం స్పెషల్ పర్పస్ వెహికల్స్ (ఎస్పీవీలు)తో సేకరించిన అప్పుల రీస్ట్రక్చర్ సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు అందినట్టు తెలిపారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (పీఎఫ్సీ), గ్రామీణ విద్యుద్ధీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నిధులు సమకూర్చాయన్నారు. అయితే ఈ నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్ బీఎఫ్ సీ) అయిన పీఎఫ్సీ, ఆర్ఈసీ లు దేశీయ, ఆఫ్‌షోర్ మార్కెట్లలోని వివిధ వనరుల నుంచి నిధులను సేకరిస్తాయి వివరించారు. వాటికయ్యే ఖర్చులను బట్టి వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయని, అప్పు తీసుకునే వారి గ్రేడింగ్‌పై కూడా వడ్డీ రేట్లపై ఆధారపడి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

ఇప్పటికే గడువు పెంచాం

కేఐపీసీఎల్ అభ్యర్థన మేరకు 2024 డిసెంబర్ వరకు పనులు పూర్తి చేయడానికి ఆర్ఈసీ లిమిటెడ్ ఇప్పటికే గడువు పొడిగించిందని తెలిపారు. అలాగే ఈ ప్రాజెక్టులు పూర్తైన తరువాత వడ్డీ రేట్ల తగ్గింపుపై పరిశీలన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపామన్నారు. అయితే అప్పుల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) గైడ్ లైన్స్ అనుగుణంగా పీఎఫ్సీ/ఆర్ఈసీల నిబంధనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్ట్ ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్–స్టాండర్డ్ డౌన్ గ్రేడ్‌కు మారుతుందని తెలిపింది.

అయితే రుణ సేవల సవాళ్లను ఎదుర్కొంటున్న తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేంద్రం స్పష్టం చేసింది. దీనికి సంబంధించి తెలంగాణ, సహా దేశంలోని అన్ని రాష్ట్రాల ఆర్థిక అంశాలు, బడ్జెట్ నిర్వహణ ఎఫ్ ఆర్ బీఎం చట్టాన్ని అనుసరించి జరుగుతాయన్నారు. కేంద్రం ప్రభుత్వం కేవలం పన్నుల్లో వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సహాయం, వివిధ ప్రాజెక్టులకు మద్దతు, మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సాయం, వంటి రూపాల్లో మాత్రమే నిధులు అందిస్తోందని మంత్రి వివరించారు.

## ఎపి లిక్కర్ స్కామ్ కేసు.. ఎవరీ వెంకటేష్ నాయుడు?



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎపి లిక్కర్ స్కామ్ కేసుతో పాటు పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు నోట్ల కట్టలతో ఉన్న వీడియో ప్రస్తుతం వైరలయ్యింది. వెంకటేష్ నాయుడు వైసిపి అధినేత జగన్, టిడిపి ఎంపి పెమ్మసానితో ఉన్న ఫోటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. వెంకటేష్ నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి అని, అతనొక పవర్ బ్రోకర్ అని, ఎవరు అధికారంలో ఉంటే వారితో ఫోటోలు దిగుతూ వారిని మంచి చేసు కుంటాడని తెలుస్తోంది. ప్రైవేట్ ఫ్లైట్ లలో తిరుగుతూ పారిశ్రామికవేత్తలకు కావాల్సిన పనులు చేయించి పెడుతూ ఉంటాడని అంటున్నారు. ఎపి లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. అయితే వైరల్ అయిన వీడియో లో వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న 35 కోట్ల రూపాయలు నగదు ఎవరిది అన్నదానిపై సిట్ అధికారులు విచారిస్తున్నారు. వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న నోట్ల కట్టల్లో రెండు వేల రూపాయల నోట్లు కూడా ఉండటంతో ఆ వీడియో ఎప్పుడు తీసినది అన్నదానిపై కూడా చర్చ సాగుతోంది.

ఆ వీడియో రెండు వేల రూపాయల నోట్లు రద్దు అయిన తర్వాత తీసిన వీడియోనా? లేక తర్వాత తీసిన వీడియోనా? అనే చర్చ ఊపందుకుంది. వీడియోలో ఉన్న నోట్ల కట్టలు లిక్కర్ స్కాంకి సమందించినదా? లేక వెంకటేష్ నాయుడు నిందితుడిగా ఉన్న మరో కేసు నందిగామలో పట్టుబడ్డ నగదుకు సంబంధించిందా? అన్న కోణంలో సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటూ, చేసి పెడుతూ వారికి లబ్ది చేకూరుస్తుంటాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వెంకటేష్ నాయుడును విచారిస్తే తప్ప పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఇతని బ్యాక్ గ్రౌండ్ చూసి పోలీసు అధికారులే బిత్తరపోతున్నారు. రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు.






## ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్...



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్యెం నారాయణ రెడ్డిని ఆడే గజేందర్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు కోతుల దాడిలో కాలు విరగడం తో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట బోథ్ బ్లాక్ ఆత్మ అధ్యక్షుడు గొర్ల రాజుయాదవ్ నాయకులు కొత్తూరు లక్ష్మణ్, జహీద్, ముస్తఫా, కదం శివకాంత్ ,నౌషాద్, మల్యాల, అంజయ్య, బద్దం పోతారెడ్డి,సద్దాం, కురుమే మహేందర్, ఆశన్న, మౌలానా, యూసుఫ్, మజీద్, వెంకట్ రెడ్డి, షఫీ, తదితరులు ఉన్నారు

## రిమ్స్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓదారుస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్: బోథ్ మండలం పిప్పల్ ధరి గ్రామానికి చెందిన తొడసం సోనేరావు ఇంట్లో ఆదివారం సాయంత్రం సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఆరుగురికి గాయాలయ్యాయి. సోనేరావు తో సహా మరో అయిదుగురు తొడసం లక్ష్మణ్, బాపురావు, షేౖరావు, గంగాప్రసాద్, మహేష్ లను రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలను రిమ్స్ డైరెక్టర్ జైసిం రాథోడ్ ను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి,పరంకుశం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావును పరామర్శించిన ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు సోదరుడు రాథోడ్ నర్సింగ్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ పట్టణంలోని నివాసానికి వెళ్లి రాథోడ్ బాపూరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాథోడ్ నర్సింగ్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్ర శేఖర్, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో నిర్వహించిన జనహిత పాదయాత్రలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు తో బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో నిర్వహించిన జనహిత పాదయాత్రకు విశేష స్పందన లభించింది. ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో సాగిన పాదయాత్రలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , మంత్రి సీతక్క , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు , ఎమ్మెల్సీ దండే విట్టల్ మాజీ మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వేణుగోపాల చారి గారు, నిర్మల్ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గారు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ లు, పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువజన, కిసాన్ కాంగ్రెస్, NSUI, INTUC విభాగాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. అంతకు ముందు విచ్చేసిన అతిథులను శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పాదయాత్రలో గిరిజనుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు కదిలారు.

## సేవా ప్రస్థానం మరింత ఉజ్వలంగా సాగాలని ఆశిస్తూ...చిలుకూరి సతీష్

అదిలాబాద్ గ్రామీణ మండల్ సీనియర్ నాయకులు జందాపూర్ గ్రామం తరుపున జన్మదిన శుభాకాంక్షలు, కంది శ్రీనివాస్ రెడ్డి

కంది శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



చిలుకూరి సతీష్ అదిలాబాద్ గ్రామీణ మండల్ సీనియర్ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యొక్క గుండె చప్పుడు మీరు! మీ అసమాన సమర్పణ, నాయకత్వం మరియు ప్రజల సేవా దృక్పథం ఆదిలాబాద్ కాంగ్రెస్ బ్రాండ్‌ను మరింత బలంగా, ఉత్సాహవంతంగా నిలబెట్టాయి. మీ నిరంతర కృషి ద్వారా జిల్లాలో సామాజిక న్యాయం, అభివృద్ధి మరియు సమానత్వం వంటి కాంగ్రెస్ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ జన్మదినం సందర్భంగా, మీరు ఆరోగ్యంతో, ఆనందంతో, మరియు మరిన్ని విజయాలతో మెరిసిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీకి మీ నాయకత్వం ఒక వరం, మరియు మీ ప్రయత్నాలు జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేస్తున్నాయి.

# నిరుపేదలకు అన్నదానం





నిరుపేదలకు అన్నదానం చేస్తున్న ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఎం ఆంజనేయులు

నిర్మల్ జిల్లా ఆగస్టు 4 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలం పిప్రి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి జి. వైష్ణవి ఎంబీబీఎస్ చదువుతున్నాడు ఆయన యొక్క పుట్టిన రోజు గతనెల జూలై 29 కుమారుడి పుట్టినరోజు సందర్భంగా తండ్రి రాములు ఆర్ఎంపీ,ఆర్థిక సహాయంతో సోమవారంలిఫుడ్ బ్యాంక్ భైంసాలి చైర్మన్ యం ఆంజనేయులు ఆద్వర్యంలో నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం నిజామాబాద్ చుట్టూ పక్కల గల యాచకులు నిరుపేదలకు దాదాపు 60 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం సుకుమార్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైద్యం పొందుతున్న వ్యక్తికి ఐదు లక్షల చెక్కు అందజేత......

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డీ....





నిమ్స్ వైద్యం పొందుతున్న బాధితుడికి ఐదు లక్షల ఎల్ఓసి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 4 అమృత్ తెలంగాణ గత వారం రోజుల క్రితం నర్సాపూర్ జీ మండలంలోని డోంగూర్గం గ్రామానికి చెందిన దనే వినయ్, కు ఆరోగ్యం బాగాలేక నిమ్స్ ఆస్పత్రిలో చేరడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి, నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించి ఈ విషయాన్ని మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరఫునుండి తప్పకుండా సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం రోజు 5 లక్షల రూపాయల ఎల్ఓసి కాపీనిలి బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఎల్ఓసి మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, మాజీ సర్పంచ్ ఖదీర్, సంతోష్ పటిల్, మాజీ జెడ్పిటిసి బుచ్చన్న , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగర్ రావు, దిగంబర్, ఉన్నారు.

## మొగిలిపేట గ్రామానికి 25 లక్షల నిధుల మంజూరు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు పార్టీల నాయకులు,మహిళలు.





మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 04 మండలం మొగిలి పేట, నడికుడ గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నుండి నిధులు విడుదల చేపించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం చేసినా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అదే విధంగా SDF నిధులు ల నుండి శ్రీ కృష్ణ యాదవ సంఘ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయించి వారికి ప్రోస్టింగ్ పత్రాన్ని అందజేశారు. ఒక్క మొగిలి పేట గ్రామానికి 25 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. అనంతరం లబ్దిదారులకు నూతన రేషన్ కార్డు లను పంపిణీ చేసారు అనంతరం బిఆర్ఎస్, బీజేపీ పార్టీ ల నుండి పలువురు నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు.

## గుడిహత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ -





**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్**

గుడి హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (PHC) జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ వివిధ వార్డులు, ఔషధ నిల్వ గదులు (Storage Room), వ్యాక్సినేషన్ గది, ప్రసూతి విభాగం, రిజిస్టర్ నమోదు పద్ధతులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్యసేవల నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. ఔషధాల లభ్యత, శుభ్రతా ప్రమాణాలు, రోగి రిజిస్టర్లు, నర్సులు వైద్యుల హాజరు రికార్డులు కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసూతి వార్డులో పేషంట్ తో వచ్చిన వారితో మాట్లాడుతూ డెలవరి ఎప్పుడైంది, శిశువు ఆరోగ్యంగా ఉన్నారా, బరువు ఎంత, ఏ ఊరి నుండి వచ్చారు , అందుతున్న సేవల పై , తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “ప్రజలకు సమర్థవంతమైన, సమయోచిత వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆరోగ్య కేంద్రంపై ఉందన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని, ఇండెంట్ పెట్టాలని తెలిపారు . ఆసుపత్రిలో అవసరమైన మరమ్మత్తులు చేసుకోవాలనీ, కిటికీ అద్దాలు పగిలి ఉండడంతో రిపేర్ చేయించాలని డిప్యూటి dmho మనోహర్ ను ఆదేశించారు . డాక్టర్ శ్యామ్ సుందర్, స్టాఫ్ నర్స్ తిరుమల రాణి, అటెండర్లు, తదితరులు ఉన్నారు.


## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ:ఈ నెల 9 వ తేదీ జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి సేన రాష్ట్ర నేత ఊకే రవి గిరిజనులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వాగొడ్డుగూడెం లో సోందెం సుమన్ బాబుఅధ్యక్షతన జరిగిన సమావేశంలో ఊకె రవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆదివాసి సేన సంఘం ఆధ్వర్యంలో వేసిన ఎల్.టి.ఆర్ కేసులపై గిరిజనులకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు వచ్చాయని వాటిని అమలు విషయంలో ప్రభుత్వ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని, సర్వే నిర్వహించి ఆదివాసీలకు స్వాధీనం చేయాలని, పోలీసులు సివిల్ వివాదాల్లోతలదూర్చడం అన్యాయమని, చట్ట ప్రకారంగా పనిచేస్తున్న సంఘ నాయకులను కొంతమంది బెదిరింపులకు



గురి చేయడం,పోలీసులు గిరిజనేతరుల పక్షాన తిరిగి తప్పుడు కేసులుపెట్టడం అనేది సమంజసం కాదని,అది చట్ట విరుద్ధమని ,వారికి ఆదివాసి సేన సంఘంగా అలాంటి వారికి తగిన బుద్ధి చట్ట ప్రకారంగా చెపుతుందని, అక్రమంగా ఏజెన్సీలో నివాసం ఉంటూ పిచ్చి వేషాలు వేస్తే చూస్తూ ఊరుకోమని,

# అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరే వంత్ రెడ్డి శుభాకాంక్షలు




అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రధానమంత్రి మరియు తెలంగాణ సీఎం జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది



అదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రక్తదానం శిబిరం శాసనసభ్యులు పాయల్ శంకర్ జన్మదిన సందర్భంగా



జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో ఏడుకొండల దర్శించుకున్న అదిలాబాద్ శాసనసభ్యులు . పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ జన్మదిన వేడుకలు సోమవారం అంబరాన్ని తాకాయి. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంతోపాటు పలు గ్రామాల ప్రజలు, బిజెపి, కార్యకర్తలు అభిమానులు, యువత స్వచ్ఛందంగా కదిలి వచ్చి జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అభిమానులతో పండగ వాతావరణం నెలకొంది. టపాసులు పేలుస్తూ స్వీట్లు తినిపిస్తూ కేకులు కట్ చేస్తూ ఎక్కడికక్కడ జన్మదిన వేడుకల్లో యువకులు పాలుపంచుకున్నారు.

మెగా మెడికల్ క్యాంపు సక్సెస్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ క్యాంప్ కార్యాలయం జన్మదిన వేడుకలతో సందడిగా మారింది. బిజెపి బీజేవైఎం కార్యకర్తలు పాయల్ శంకర్ అభిమానులు 720 మంది మెగా మెడికల్ క్యాంపులో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం అందించారు.

# తల్లిపాల వారోత్సవాలు, పోషకాహార దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సంబంధిత అధికారులతో కలది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు , పోషకాహార దినోత్సవం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం జరుగుతుందని, తల్లి పాల వారోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవం జరుపుకుంటారు. తల్లి పాల యొక్క ప్రాముఖ్యత, శిశువులకు తల్లి పాలు అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు, తల్లి పాల యొక్క పోషక విలువలను గురించి అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు ఈ వారంలో, తల్లి పాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి, తల్లిపాల గురించి తప్పుడు సమాచారాన్ని తొలగించడానికి, తల్లులకు మద్దతు ఇవ్వడానికి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు

పోషకాహార దినోత్సవం:

ఆగస్టు నెలలో పోషకాహార దినోత్సవం కూడా జరుపుకుంటారు. ఇది సాధారణంగా పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను , పిల్లల పెరుగుదలకు అవసరమైన పోషకాహారం గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,

తల్లి పాలే శిశువులకు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం.

తల్లి పాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయి.



తల్లి పాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది, అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది.

తల్లులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తల్లి పాలు ఎంతో అవసరం.

ప్రభుత్వాలు , ఆరోగ్య సంస్థలు తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, తల్లి పాల సంస్కృతిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెలలో చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధులు నియంత్రించేందుకు పకడ్బందీ ప్రణాళికలను అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే మూడుసార్లు జ్వర సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. పెంబి మండలానికి జాతీయస్థాయిలోనే ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో కాంస్య పతకం రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అధికారుల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని అన్నారు. పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ జాతీయస్థాయిలో మంచి స్థానంలో నిలవడం లో ఫ్రంట్ లైన్ వర్కర్స్ కృషి గర్వించదగ్గదని అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని స్వీకరించినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లను జిల్లా అధికారుల సంఘం తరపున సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు పెద్ద ఎత్తున అవయవదానానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు చెందిన వైద్య, ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఉద్యోగి జొన్న వినోద్ కుమార్ దంపతులు మరణానంతరం వారి దేహాలను నిర్మల్ వైద్య కళాశాలకు విద్యార్థుల శిక్షణ కొరకు దానం చేయనున్నట్లు తెలిపారు. తన దేహాన్ని మరణానంతరం దానం చేయడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. దీని ద్వారా వైద్య కళాశాల విద్యార్థులకు శిక్షణ, శాస్త్రీయ పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. అవయవదానంతో ఎంతోమంది జీవితాలలో మరణానంతరం కూడా వెలుగును నింపవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా దేహాన్ని దానం చేయడానికి ముందుకు వచ్చిన వినోద్ కుమార్ దంపతులను కలెక్టర్ అభినందించారు. ఇంతకుముందే వారి కుటుంబం నుంచి శరీరాలను పలు వైద్య కళాశాలలకు దానం చేసినందుకు వారిని ప్రశంసించారు. ఆయనను అదనపు కలెక్టర్ల తో కలిసి పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ సన్మానించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ నార్నూర్ బ్లాక్ రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్‌లో స్వర్ణ పతకం అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు ఘన సన్మానం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ హైదరబాద్ రాజ్‌భవన్ లో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ నార్నూర్ బ్లాక్ రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ లో గౌరవనీయ గవర్నర్ గారి చేతుల మీదుగా స్వర్ణ పతకాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా గారిని, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమతి శ్యామలాదేవి , జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ

“ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు ‘వెనుకబడిన అదిలాబాద్ జిల్లా’ అనే మాటను రూపుమాపేలా చేయాలనీ, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి చేయడమే మన లక్ష్యం”గా పనిచేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తిస్తూ, ఈ సందర్భంగా అధికారులు , సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణి లో 112 దరఖాస్తులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదులలో 112 ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖలకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అర్జీలు పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, రహదారులు, విద్య, వైద్యం, మున్సిపాలిటీ, dwo, రెవెన్యు తదితర దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ గ్రీవెన్స్ లో ఆర్డీఓ స్రవంతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలి.

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహన**

**జిల్లా నలుమూలల నుండి జిల్లా ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేసిన బాధితులు. 38 దరఖాస్తుల స్వీకరణ.**

**సుదూర ప్రాంతాల వారు సమస్యలను, ఫిర్యాదులను నేరుగా జిల్లా ఎస్పీకి 8712659973 నెంబర్ వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేయవచ్చు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



: ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఫిర్యాదుదారుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును సమస్యలను వీలైనంతవరకు పరిష్కరిస్తూ ప్రజల కు జిల్లా పోలీసుల పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి నేరుగా జిల్లా ఎస్పీని కలవడానికి జిల్లా నలుమూలల నుండి 38 మంది ఫిర్యాదుదారులు విచ్చేసి తమ సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి పోలీసు సిబ్బందిని కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించలేని వారు జిల్లాలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై లేదా తమకు తెలిసిన సమాచారం పై ఫిర్యాదులపై నేరుగా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించాలని ఇది జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడుతుంది. ప్రజా ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, భూ ఆక్రమణలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో కూడిన సమస్యలకు సంబంధించిన బాధితులు సమస్యలను జిల్లా ఎస్పీ గారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# చోరికి గురైన 70 సెల్ ఫోన్లను తిరిగి అప్పగించిన నిర్మల్ పోలీసులు

**మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా www.ceir.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలి.**

**జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 70 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత.**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.**




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి CEIR పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 70 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 70 మొబైల్ ఫోన్లు లి(సుమారుగా ఎనిమిది లక్షల నలభై వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఎస్పీ గారు మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1566 ఫోన్లు (సుమారుగా కోటి ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. CEIR ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమ స్ఫూర్తి శిబూ సోరెన్ కన్నుమూత



న్యూఢిల్లీ / రాంచీ: అమృత్ తెలంగాణ: గిరిజన భూ నేత, ప్రాంతీయ ఉద్యమ వెన్నెముక శిబూ సోరెన్ కన్నుమూశారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి,కేంద్ర మాజీ మంత్రి, జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకులు, రాజ్యసభ ఎంపి అయిన సోరెన్ గిరిజన ఉద్యమాల సైరన్ గా పేరొందారు. అనారోగ్య కారణాలతో దేశ రాజధాని ఢిల్లీలోని సర్ గంగారాం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈ నేత తమ 81వ ఏట సోమవారం మృతి చెందారు. నెలరోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్యం కొద్ది రోజులుగా విషమిస్తూ వచ్చింది. ఆయన మృతి వార్తను సోరెన్ కుమారుడు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సమాచార మాధ్యమాల ద్వారా ప్రకటించారు. తమ ప్రియమైన దిషోమ్ గురూజీ (భూ నాయకుడు) ఇక లేరని, ఇక తాము అంతా కోల్పోయినట్లే అని భావోద్వేగంతో స్పందించారు. ఆయన మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు.

వయస్సు మీద పడటంతో చికిత్సకు శారీరక వ్యవస్థ సహకరించలేకపోవడంతో మృతి చెందారు. ఇక్కడి ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎకె భల్లా ఓ ప్రకటన వెలువరించారు. బహుళ స్థాయి వైద్య బృందం శక్తివంచన లేకుండా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఆయన ప్రశాంతంగా ఈ రోజు చనిపోయారని వివరించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఆయన జనాదరణ పొందిన మాస్ లీడర్ అని తమ ప్రకటన ద్వారా నివాళులు అర్పించారు. సోరెన్ 1944 జనవరి 11వ తేదీన జన్మించారు. అప్పట్లో అవిభక్త బీహార్‌లో ఉన్న రామ్‌గగఢ్ జిల్లాలోని మారుమూల నెమ్రా గ్రామంలో సంతాల్ తెగ కుటుంబంలో పుట్టిన ఆయన విద్యాభ్యాసం ఎక్కువగా ఈ జిల్లాలోనే సాగింది. శిబూ రూపీ కిస్కూను పెళ్లి చేసుకున్నారు. ముగ్గురు కుమారులు దుర్గా సోరెన్, హేమంత్ సోరెన్, బసంత్ సోరెన్, కుమార్తె అంజలి సోరెన్. కుమారులు కుమార్తె కూడా జెఎంఎం తరఫున రాజకీయాల్లో ఉంటూ వస్తున్నారు.

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం

సోరెన్ 40 సంవత్సరాల రాజకీయ సేవల అనుభవం ఉన్న వ్యక్తి. దేశంలోని పలువురు ప్రాంతీయ నేతలకు స్ఫూర్తిగా నిలిచారు. లోక్‌సభకు ఎనిమిది సార్లు ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు రాజ్యసభ ఎంపిగా వ్యవహరించారు. ఇప్పుడు రెండో దఫా ఎగువ సభ సభ్యుడిగా ఉన్నారు. గిరిజన సంతాల్ తెగకు చెందిన సోరె జార?ండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో జన్మించారు. అప్పట్లో ఈ ప్రాంతం బీహార్‌లో అంతర్భాగంగా ఉండేది. రాజకీయ ప్రయాణం పలు కీలక మలుపులతో సాగింది. వామపక్ష కార్మిక సంఘాల నేత ఎకె రాయ్, కుర్మి మహతో నేత బినోద్ బిహారీ మహతో కలిసి ముందుకు సాగిన ఆయన 1972లో జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం)ను స్థాపించారు. బీహార్ నుంచి తమ గిరిజన సంతాల్ ప్రాంతం విడిపోయేందుకు తమకంటూ ప్రత్యేక ఉనికి చాటుకునేందుకు జెఎంఎం ద్వారా గిరిజనులను పోగుచేసుకుని ఉద్యమం సాగించారు. ఈ క్రమంలో 2000 సంవత్సరంలో జార?ండ్ రాష్ట్రం అవతరించింది. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఉద్యమానికి జెఎంఎం ఉద్యమం స్ఫూర్తి అయింది. శిబూ సోరెన్ పోరాట స్ఫూర్తి గురించి కెసిఆర్ పలు సందర్భాలలో ప్రస్తావించారు.

దుమ్కా నుంచే ఎంపిగా విజయ ఢంకా

శిబూ 1980లో తొలిసారిగా దుమ్కా ఎంపి స్థానంలో గెలుపొందారు. అప్పటి నుంచి ఈ జిల్లా పట్టణ కేంద్రం జెఎంఎంకు పెట్టని కోట అయింది. వరుస విజయాల దశలో ఆయనకు ఇక్కడ 2019లో అపజయం ఎదురైంది. ఆయనను అప్పుడు బిజెపికి చెందిన నళిన్ సోరెన్ అత్యధిక ఓట్ల మెజార్టీతో ఓడించారు. సోరెన్ కేంద్ర మంత్రిగా, మూడు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. అయితే ఎప్పుడు కూడా ఆయన పూర్తికాలం అధికారంలో ఉండలేకపోయారు. 2005లో తొలిసారి సిఎం అయ్యారు. అయితే అసెంబ్లీలో బల నిరూపణ చేసుకోలేకపోవడంతో తొమ్మిది రోజుల్లోనే పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. సంకీర్ణ రాజకీయాధికారాల సమీకరణల ఫలితంగా ఆ తరువాత రెండు సార్లు కూడా ఆయన ఎక్కువ రోజులు పదవిలో ఉండలేకపోయారు.

కేంద్ర మంత్రిగా కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. 2004లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. అయితే అంతకు ముందటి ఓ కేసులో అరెస్టు వారంట్ ఎదురుకావడంతో పదవికి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. బెయిల్ తరువాత తిరిగి మంత్రి అయ్యారు. అయితే జార?ండ్ సిఎం గా బాధ్యతలు తీసుకోవల్సి రావడంతో కేంద్ర మంత్రి పదవిని వదులుకున్నారు. అయితే పదిరోజులే సిఎంగా ఉన్నారు. తరువాత కేంద్ర బొగ్గు గనుల మంత్రిగా 2006లో నియుక్తులు అయ్యారు. కానీ తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా హత్య కేసులో ఆయన దోషిగా నిరూపితం కావడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. అప్పట్లో ఓ కేంద్ర మంత్రి దోషిగా నిర్ధారితం కావడం తొలిసారి అయింది. తరువాత ఈ కేసులో ఆయన నిర్దోషి గా బయటకు వచ్చారు.

సోరెన్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సంతాపాలు

సీనియర్ నేత శిబూ సోరెన్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణంతో దేశంలో సామాజిక న్యాయం సాధన దిశలో నష్టం వాటిల్లిందని తెలిపారు. గిరిజన తెగలకు ఆయన నాయకత్వం వహించారు. జార?ండ్‌కు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారని పేర్కొన్నారు. అట్టడుగు స్థాయిలె ఆచప సేవలు ఘననీయం అని కితాబు వెలువరించారు. ఆయన కుటుంబ సభ్యులకు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సానుభూతి తెలియచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తమ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన గిరిజన తెగల సాధికారికతకు పాటుపడ్డారని తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల పక్షపాతిగా పనిచేశారని పేర్కొన్నారు. హెూం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఖర్గే, బీహార్ సిఎం నితీశ్ కుమార్, నవీన్ పట్నాయక్, ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర నేతలు సోరెన్ కుటుంబానికి సంతాపం తెలియచేశారు. ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆయన తన స్నేహితుడని, ఇరువురం కలిసిచేసిన పోరాటాలు ఉద్యమాలు ఇప్పటికీ గుర్తుకు వస్తాయని స్పందించారు. ఉత్తరప్రదేశ్ సిఎం ఆదిత్యానాథ్, తమిళనాడు సిఎం స్టాలిన్ ఇతర రాష్ట్రాల రాజకీయ పార్టీల నాయకులు సోరెన్‌కు నివాళులు అర్పించారు.

# కెసిఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండమే: జీవన్ రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌పై కక్ష పెంచుకున్న సిఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని నిరాధారమైన నిందలు మోపి ఆయనను అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందే కుట్ర చేస్తున్నారని ఆ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎంఎల్ఎ ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. కెసిఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్ని గుండంగా మారుతుందని హెచ్చరించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కక్ష సాధింపు మిషన్ అని జీవన్‌రెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఆరేళ్ల కాళేశ్వరం ప్రాజెక్టు నీళు నూరేళ్ళ కన్నీళ్లు తుడిచాయని పేర్కొన్నారు. కెసిఆర్ అపర భగీరథ యత్నానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు. కెసిఆర్‌పై నిందలు మోపిన సిఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణులను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కెసిఆర్ జోలికొస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# తల్లి పాలే పిల్లలకు సంపూర్ణ ఆహారం: డీడబ్ల్యూఓ స్వర్ణలత

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: ఇతర ఆహారపదార్థాలు కన్నా పాలు తాగే వయస్సు పిల్లలకు తల్లి పాలే సంపూర్ణ ఆహారం అని డీడబ్ల్యుఓ స్వర్ణలత అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అశ్వారావుపేట సెక్టార్ పరిధిలో ఏడు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారం అందించడం,అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించిన సందర్భంగా ఆమె తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వాటి వల్ల పిల్లలకు కలుగు లాభాలను వివరించారు. ఇమ్యూనైజేషన్ పూర్తి చేసుకొని వయసుకు తగ్గ బరువు ఉన్న పిల్లలను గుర్తించి బహుమతులు అందించారు. అనంతరం పలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసారు.స్థానిక వృద్ధాశ్రమం అమ్మ సేవా సదనాన్ని పరిశీలించారు. ఆమె వెంట సీడీపీఓ ముత్తమ్మ, సూపర్వైజర్లు పద్మావతి, సౌజన్య, రమాదేవి, వరలక్ష్మి అశ్వారావుపేట సెక్టార్ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.







# నోరా ఫతేహి.. స్పెషల్ షో అదుర్స్..!



బాలీవుడ్ స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది హాట్ బ్యూటీ నోరా ఫతేహి. మోడల్ గా కెరియర్ మొదలు పెట్టి మ్యూజిక్ వీడియోస్ తో బీ టౌన్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసిన ఈ అమ్మడు సౌత్ సినిమాల్లో కూడా స్పెషల్ అప్పియరన్స్ ఇస్తుంది. ఐటం సాంగ్స్ చేస్తే తనే చేయాలి అన్న రేంజ్ లో నోరా ఫతేహి గ్లామర్ షో ఉంటుంది. ఎలాగు అమ్మడు చేస్తున్న సాంగ్స్ కూడా సినిమాకు ప్లస్ అవుతున్నాయి.. సినిమాలు మంచి ఫలితాలు అందుకోవడంతో నోరాకి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. బాలీవుడ్ లో మాత్రమే కాదు తెలుగులో కూడా నోరా స్పెషల్ సాంగ్స్ అలరిస్తున్నాయి. స్టార్ సినిమాలో స్పెషల్ సాంగ్ అంటే ఎవరైనా హీరోయిన్ చేస్తే ఓకే లేదంటే నోరాని దించేస్తున్నారు మన వాళ్లు. ఈ అటెన్షన్ ని మరింత కొనసాగించాలని సినిమాలో సాంగ్స్ తోనే కాదు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా రెచ్చిపోతుంది నోరా ఫతేహి. రీసెంట్ గా ఫ్రెండ్స్ గ్యాంగ్ తో బోట్ షికారు వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన అమ్మడు లేటెస్ట్ గా రెడ్ హాట్ డ్రెస్ లో ఆడియన్స్ ని టెంప్ట్ చేసేలా అందాల కిక్ ఇస్తుంది. గ్లామర్ ట్రీట్ అందిచడంలో తన స్టైల్ వేరే అని చాటిచెబుతున్న నోరా తన ఫోటో షూట్స్ తో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూ వస్తున్న నోరాకి లేటెస్ట్ గా తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాలో ఛాన్స్ వచ్చినట్టు తెలుస్తుంది. అ సినిమాలో అమ్మడికి స్పెషల్ సాంగ్ ఆఫర్ ఇచ్చారట డైరక్టర్ క్రిష్. తెలుగులో బాహుబలిలో ఇరుక్కుపో సాంగ్ చేసి తెలుగు ఆడియన్స్ ని అలరించిన నోరా ఇక మీదట ఎలాంటి ఛాన్స్ వచ్చినా చేస్తానని అంటుంది. మ్యూజిక్ వీడియోస్ స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఆమె మోడల్ గా కూడా మంచి క్రేజ్ తెచ్చుకుంది. అయితే ఎక్కువగా అమెని స్పెషల్ ఐటం సాంగ్స్ తోనే క్రేజ్ తెచ్చుకోవడంతో అమ్మడికి అలాంటి అవకాశాలే ఇస్తున్నారు. ఏది ఏమైనా నోరా చేస్తున్న ఈ అందాల ప్రదర్శకి చూస్తుంటే అమ్మడికి హీరోయిన్ ఛాన్స్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఏముంది కొద్దిగా ప్రాక్టీస్ చేస్తే ఇప్పుడు డ్యాన్స్ చేసి అలరించినట్టే అప్పుడు యాక్టింగ్ తో కూడా ఆకట్టుకుంటుంది నోరా.

# చిన్న గౌను వేసుకున్న పెద్ద పాప..!



ఆర్జీవితో ఒక చిన్న ఇంటర్వ్యూ చేసి సూపర్ పాపులర్ అయిన భామ అరియానా గ్లోరీ.. ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ సీజన్ 4 ఛాన్స్ కూడా అందుకుంది. ఆ సీజన్ లో తన అదిరిపోయే స్ట్రాటజీలతో.. ఆట తీరుతో అందరిని మెప్పించింది. బిగ్ బాస్ ఇమేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకున్న భామల్లో అరియానా ఒకరు. బిగ్ బాస్ నుంచి వచ్చాక అరియానా రేంజే మారిపోయింది. హౌస్ లో ఉన్నప్పుడే ఆడపులి అనిపించుకున్న అరియానా షో తర్వాత వరుస ఛాన్సులతో సత్తా చాటుతుంది. బిగ్ బాస్ సీజన్ 4 తర్వాత బిగ్ బాస్ నాన్ స్టాప్ లో కూడా అరియానా అలరించింది. ఓటీటీ సీజన్ లో కూడా అరియానా తన మార్క్ చూపించింది. ఇక బిగ్ బాస్ సీజన్ 5లో ఎలిమినేటెడ్ కంటెస్టెంట్స్ ఇంటర్వ్యూస్ చేయగా సీజన్ 6 కోసం ఆమె బీబీ కేఫ్ ఎపిసోడ్స్ చేస్తుంది. హౌస్ లో జరిగే విషయాల పట్ల తన పాయింట్ ఆఫ్ వ్యూ చెబుతూ ప్రతిరోజు రివ్యూ ఇస్తుంది అరియానా. దాదాపు హౌస్ లో ఉన్న కంటెస్టెంట్స్ ఎంత సంపాదిస్తున్నారో బీబీ కేఫ్ ద్వారా రోజుకి భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందట అరియానా. ఇదేకాకుండా అమ్మడు తన సోషల్ మీడియా ఫోటోలతో ఇంకొంత క్రేజ్ తెచ్చుకుంటుంది. గ్లామర్ షోలో అషు రెడ్డి అంత కాకపోయినా తొడల అందాల వరకు చూపిస్తూ అదరగొడుతుంది అరియానా. లేటెస్ట్ గా అరియానా ఓ చిన్న గౌనులో ఇచ్చిన ఫోజులు తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అరియానా ఈ స్టిల్స్ సోషల్ మీడియాలో ఆమె ఫ్యాన్స్ ని తెగ నచ్చేశాయి. ఓ పక్క బీబీ కేఫ్ కి హోస్ట్ గా చేస్తూ మరోపక్క ఇలా సోషల్ మీడియాతో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది అరియానా. బిగ్ బాస్ వల్ల కెరియర్ సెట్ రైట్ చేసుకున్న వారిలో అరియానా ముందు వరసలో ఉంటుంది. యూట్యూబ్ యాంకర్ గా మొదలైన తన కెరియర్ ఇప్పుడు స్టార్ మా లో మోస్ట్ వాంటెడ్ బిగ్ బాస్ ఇంటర్వ్యూస్ హోస్ట్ గా క్రేజ్ తెచ్చుకుంది. మధ్య మధ్యలో అమ్మడు చేస్తున్న గ్లామర్ షో ఆమెకు ఎక్స్ ట్రా మైలేజ్ వచ్చేలా చేస్తున్నాయి. ఏది ఏమైనా బిగ్ బాస్ షో ద్వారా లాభ పడ్డ వారిలో అరియానా పేరు మారుమోగుతుంది. బిగ్ బాస్ కి వెళ్లాలనుకునే వారికి అరియానా ఆఫర్లు చూసే స్ఫూర్తి పొందుతారని చెప్పొచ్చు. ఎన్నాళ్లని ఇలా స్మాల్ స్క్రీన్ మీద ఉంటాం.. సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ చేయదా అంటే.. దానికి ఇంకాస్త టైం ఉంది. సరైన పాత్రలు రావాలి కదా అంటుంది అరియానా.

# బాలయ్య కోసం ఆ బ్యూటీని దించేస్తున్నారా?



నందమూరి బాలకృష్ణ 'అఖండ' బ్లాక్ బస్టర్ హిట్ తరువాత మళ్లీ ఫామ్ లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకొవడమే కాకుండా వసూళ్ల పరంగానూ బాలయ్య సినిమాల్లో సరికొత్త రికార్డుని సృష్టించింది. ఈ మూవీ అందించిన సక్సెస్ జోష్ లో వున్న నందమూరి బాలకృష్ణ అదే ఊపుతో 'క్రాక్' ఫేమ్ గోపీచంద్ మలినేని సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇటీవలే ఈ భారీ యాక్షన్ డ్రామాకు 'వీర సింహారెడ్డి' అనే టైటిల్ ని ఫైనల్ చేసిన విషయం తెలిసిందే. అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీలో నందమూరి బాలయ్య సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో మరింత పవర్ ఫుల్ గా కినిపించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీని 2023 సంక్రాంతికి భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు మేకర్స్ తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీని సంక్రాంతి బరిలో నిలుపుతామని ప్రకటించిన చిత్ర బృందం త్వరలో రిలీజ్ డేట్ ని ప్రకటించబోతోంది. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో వరలక్ష్మీ శరత్ కుమార్ మలయాళ నటి హనీ రోజ్ కన్నడ నటుడు దునియా విజయ్ లాల్ రవిశంకర్ చంద్రిక రవి నటిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ ని పూర్తి చేస్తున్న చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేసి త్వరలోనే ప్రమోషన్స్ ని ప్రారంభించబోతున్నారు.




# బుల్లితెర భామ బోర్డర్ దాటేస్తుంది..!



కొంతమంది భామలు సిల్వర్ స్క్రీన్ పై మెరవాలన్న కలలు ఉన్నా వారికి అవకాశాలు రాకనో లేక వచ్చిన వాటితో సరిపెట్టుకోవాల్సి వచ్చో కానీ వెండితెర మీద కెరియర్ కొనసాగించలేదు. సిల్వర్ స్క్రీన్ పై లక్ కలిసి రాకపోయినా బుల్లితెర మీద మాత్రం సంచలనాలు సృష్టిస్తారు. స్మాల్ స్క్రీన్ పై స్టార్ కేజ్ తెచ్చుకున్న యాక్ట్రెస్ అంకిత లోఖండె. ఏక్తా కపూర్ సూపర్ హిట్ సీరియల్ పవిత్ర రిష్ట సీరియల్ లో నటించిన అమ్మడు ఆ తర్వాత వరుస సీరియల్స్ చేస్తూ సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఒకానొక దశలో బుల్లితెర మీద హయ్యెస్ట్ రెమ్యునరేషన్ అందుకున్న వారిలో అంకిత ఒకరిగా నిలిచారు. ఇక సీరియల్స్ చేస్తున్న టైం లోనే హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ తో కొన్నాళ్లు డేటింగ్ లో ఉంది అంకిత. అయితే ఏడాది తర్వాత వాళ్లిద్దరు మళ్లీ ఎవరి దారి వారు చూసుకున్నారు. అంకిత 2019లో మళ్లీ బిజినెస్ మ్యాన్ విక్కీ జైన్ తో ప్రేమలో పడ్డది. 2021లో అతన్ని పెళ్లాడింది. ఓ పక్క సీరియల్స్ లో చేస్తూనే మరోపక్క సినిమాల ప్రయత్నాలు చేసింది అంకిత. లీడ్ హీరోయిన్ గా కాకపోయినా మణికర్ణిక బాగి 3లో నటించింది అమ్మడు. స్మాల్ స్క్రీన్ పై కెరియర్ సూపర్ జోష్ లో ఉండగా సినిమాలు ఫోటో షూట్స్ మాత్రమే కాకుండా తన ఫోటో షూట్స్ తో ఆకట్టుకుంటుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com